

తీన్మార్ మల్లన్న-ఎమ్మెల్సీ, తెలంగాణ రాజ్యాధికార పార్టీ అధ్యక్షులు

# తెలంగాణ జీవగడ్డ

ఎడిటర్:
మోటపలుకుల వెంకట్
డిజిటల్ పత్రిక






ఎడిటర్ : మోటపలుకుల వెంకట్ , ఆదివారం 22-02-2026 సంపుటి :02 సంచిక : 136 పేజీలు :04 వెల : 3.00

# గాంధీ సిద్ధాంతాలను విశ్వసించే పార్టీ కాంగ్రెస్

## ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి



వికారాబాద్, ఫిబ్రవరి 21: రెండు తెలుగు రాష్ట్రాల డీసీసీ అధ్యక్షుల శిక్షణ కార్యక్రమాన్ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈరోజు(శనివారం) ప్రారంభించారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ.. ఈ శిక్షణ డీసీసీ అధ్యక్షులకు ఎంతో ఉపయోగపడుతుందని తెలిపారు. వారి అవకాశాలను మెరుగుపరుచుకునేందుకు దీన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. పార్టీ విధానాలు, ప్రజల సమస్యలపై చర్చించేందుకు ఈ తరగతులు సహాయపడతాయని సీఎం అన్నారు. రిజర్వేషన్లను రద్దు చేయాలనే కుట్ర జరుగుతోందని విమర్శించారు.భారతదేశ ఆత్మ గ్రామాల్లోనే ఉందని ముఖ్యమంత్రి తెలిపారు. గాంధీ సిద్ధాంతాలను విశ్వసించే పార్టీ కాంగ్రెస్ అని ఆయన గుర్తుచేశారు. గాంధీజీపై లాఠీలు ఎత్తడానికి బ్రిటిషర్లు బయపడ్డారని, దేశభక్తులమని అనుకునే కొందరు తూటాలతో గాంధీని చంపారని విమర్శించారు. పార్టీలో భిన్నాభిప్రాయాలు ఉంటాయని, గాంధీ ఆలోచనలపై కూడా భిన్నాభిప్రాయాలు చెప్పినవారు ఉన్నారని తెలిపారు. 'భిన్నాభిప్రాయాలు చెప్పిన వారిని తరిమేస్తే మనకే నష్టం.. అందరూ కలిసి పనిచేస్తే అనుకున్నది సాధించవచ్చు' అని రేవంత్ అన్నారు. రెండున్నర శాతం ఓట్ల నుంచి 40 శాతం వరకు కాంగ్రెస్ పార్టీని తీసుకొచ్చామన్నారు. డిజిటల్ మెంబర్‌షిప్‌పై దృష్టి పెట్టాలని ముఖ్యమంత్రి

2



# అమెరికాతో ఒప్పందాల వల్ల మన రైతులకు నష్టం

హైదరాబాద్, ఫిబ్రవరి 21 : కేంద్ర ప్రభుత్వం అమెరికాతో ఇటీవల చేసుకున్న ఒప్పందాల వల్ల తెలంగాణ రైతులతో పాటూ దేశంలోని రైతులు తీవ్ర నష్టానికి గురయ్యే ప్రమాదం ఉందని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీశ్‌రావు వ్యాఖ్యానించారు. అమెరికాలో సాగవుతున్న జొన్న, మొక్కజొన్న, సోయాబీన్, పత్తి వంటి పంటలను భారతదేశంలోకి ఎలాంటి టాక్స్ లేకుండా అనుమతించడం వల్ల మన దేశంలో వివిధ రాష్ట్రాల్లో ఉన్న రైతులతో పాటు తెలంగాణ రాష్ట్రంలో ఉన్న రైతులు ప్రమాదంలో పడతారని తెలిపారు. మన దేశంలో కూడా అన్నదాతలు మొక్కజొన్న, జొన్న, సోయాబీన్, పత్తి పంటలని ఎక్కువగా పండిస్తూ జీవనం సాగిస్తున్నారని వివరించారు. అమెరికా దేశం నుంచి ఈ పంటలను దిగుమతి చేసుకోవడం వల్ల తెలంగాణలో ఉన్న రైతులంతా నష్టపోయే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు.

2




# పంచాయతీలకు రూ.387 కోట్లు విడుదల

తెలంగాణలోని గ్రామ పంచాయతీలకు కేంద్ర ప్రభుత్వం తీపి కబురు అందించింది.15వ ఆర్థిక సంఘం నిధుల్లో భాగంగా 3వ విడతగా రూ.387.53 కోట్లు విడుదల కావడంతో గ్రామీణ సంస్థలకు భారీ ఊరట లభించింది.ఇటీవల పంచాయతీ ఎన్నికలు ముగియడంతో పెండింగ్ గ్రాంట్ల విడుదలకు లైన్ క్లియర్ కాగా,ఇప్పటివరకు మూడు విడతల్లో కలిపి మొత్తం రూ.1,034.42 కోట్లు రాష్ట్రానికి జమయ్యాయి.ఈ నిధులను ప్రధానంగా పారిశుద్ధ్యం,తాగునీరు,మౌలిక వసతుల కల్పన వంటి అత్యవసర పనులకు వినియోగించాలని ప్రభుత్వం స్పష్టం చేసింది.

# ఏడాదిలోనే 26 లక్షల కోట్లు



2

వాషింగ్టన్, ఫిబ్రవరి 21:ఇతర దేశాల నుంచి అమెరికాలోకి వచ్చే వస్తువులపై భారీగా సుంకాలు విధించటం ద్వారా అమెరికా ఖజానాను నింపాలన్న ట్రంప్ ఆశయం గతేడాది నెరవేరింది.ఇతర దేశాల నుంచి అమెరికాలోకి వచ్చే వస్తువులపై భారీగా సుంకాలు విధించటం ద్వారా అమెరికా ఖజానాను

తెలంగాణ
జీవగడ్డ
ఎడిటర్:
మోటపలుకుల వెంకట్
డిజిటల్ పత్రిక



# అమెరికాతో ఒప్పందాల వల్ల మన రైతులకు నష్టం



హైదరాబాద్, ఫిబ్రవరి 21 : కేంద్ర ప్రభుత్వం అమెరికాతో ఇటీవల చేసుకున్న ఒప్పందాల వల్ల తెలంగాణ రైతులతో పాటూ దేశంలోని రైతులు తీవ్ర నష్టానికి గురయ్యే ప్రమాదం ఉందని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీశ్‌రావు వ్యాఖ్యానించారు. అమెరికాలో సాగవుతున్న జొన్న, మొక్కజొన్న, సోయాబీన్, పత్తి వంటి పంటలను భారతదేశంలోకి ఎలాంటి టాక్స్ లేకుండా అనుమతించడం వల్ల మన దేశంలో వివిధ రాష్ట్రాల్లో ఉన్న రైతులతో పాటు తెలంగాణ రాష్ట్రంలో ఉన్న రైతులు ప్రమాదంలో పడతారని తెలిపారు. మన దేశంలో కూడా అన్నదాతలు మొక్కజొన్న, జొన్న, సోయాబీన్, పత్తి పంటలని ఎక్కువగా పండిస్తూ జీవనం సాగిస్తున్నారని వివరించారు. అమెరికా దేశం నుంచి ఈ పంటలను దిగుమతి చేసుకోవడం వల్ల తెలంగాణలో ఉన్న రైతులంతా నష్టపోయే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు.హైదరాబాద్‌లోని ఎన్టీఆర్ స్టేడియంలో రైతులకు సంబంధించిన ఓ కార్యక్రమానికి హరీశ్‌రావు ఇవాళ (శనివారం) హాజరయ్యారు. వివిధ స్టాల్స్‌ను ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా హరీశ్‌రావు మాట్లాడుతూ.. రైతులు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని సద్వినియోగం చేసుకొని వ్యవసాయం చేస్తే మంచి లాభాలు పొందే అవకాశం ఉందని సూచించారు. మారుతున్న కాలానికి అనుగుణంగా వస్తున్న యాంత్రిక పరికరాలను ఉపయోగించుకోవాలని దిశానిర్దేశం చేశారు.రైతు భరోసా రావడం లేదు..గత రెండు సంవత్సరాలుగా కాంగ్రెస్ సర్కార్ రైతు భరోసా రావడం లేదని హరీశ్‌రావు ఆరోపించారు. కేవలం 12 గంటల పాటే విద్యుత్ సరఫరా ఇస్తున్నారని, ఎరువులు సకాలంలో అందడం లేదని చెప్పుకొచ్చారు. అన్నదాతల సమస్యలను త్వరలో జరిగే రాష్ట్ర బడ్జెట్ సమావేశాల్లో రేవంత్‌రెడ్డి ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి వాటి పరిష్కారానికి చర్యలు తీసుకుంటానని ఆయన భరోసా ఇచ్చారు. ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో వ్యవసాయం చేసే రైతులకు వ్యవసాయ పనిముట్లు, డ్రోన్లు, ట్రాక్టర్లు సబ్సిడీకి ఇచ్చే విధంగా బడ్జెట్‌లో నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు. ఈ విషయాన్ని కూడా కేంద్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామని హరీశ్‌రావు పేర్కొన్నారు.

# గాంధీ సిద్ధాంతాలను విశ్వసించే పార్టీ కాంగ్రెస్




వికారాబాద్, ఫిబ్రవరి 21:
రెండు తెలుగు రాష్ట్రాల డీసీసీ అధ్యక్షుల శిక్షణ కార్యక్రమాన్ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈరోజు(శనివారం) ప్రారంభించారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ.. ఈ శిక్షణ డీసీసీ అధ్యక్షులకు ఎంతో ఉపయోగపడుతుందని తెలిపారు. వారి అవకాశాలను మెరుగుపరుచుకునేందుకు దీన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. పార్టీ విధానాలు, ప్రజల సమస్యలపై చర్చించేందుకు ఈ తరగతులు సహాయపడతాయని సీఎం అన్నారు. రిజర్వేషన్లను రద్దు చేయాలనే కుట్ర జరుగుతోందని విమర్శించారు.భారతదేశ ఆత్మ గ్రామాల్లోనే ఉందని ముఖ్యమంత్రి తెలిపారు. గాంధీ సిద్ధాంతాలను విశ్వసించే పార్టీ కాంగ్రెస్ అని ఆయన గుర్తుచేశారు. గాంధీజీపై లాఠీలు ఎత్తడానికి బ్రిటిషర్లు బయపడ్డారని, దేశభక్తులమని అనుకునే కొందరు తూటాలతో గాంధీని చంపారని విమర్శించారు. పార్టీలో భిన్నాభిప్రాయాలు ఉంటాయని, గాంధీ ఆలోచనలపై కూడా భిన్నాభిప్రాయాలు చెప్పినవారు ఉన్నారని తెలిపారు. 'భిన్నాభిప్రాయాలు చెప్పిన వారిని తరిమేస్తే మనకే నష్టం.. అందరూ కలిసి పనిచేస్తే అనుకున్నది సాధించవచ్చు' అని రేవంత్ అన్నారు. రెండున్నర శాతం ఓట్ల నుంచి 40 శాతం వరకు కాంగ్రెస్ పార్టీని తీసుకొచ్చామన్నారు. డిజిటల్ మెంబర్‌షిప్‌పై దృష్టి పెట్టాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సూచించారు.పార్టీ బాధ్యతలు తీసుకున్న వారిని వెతికి మరీ పదవులు ఇచ్చామని సీఎం చెప్పుకొచ్చారు. నాయకుల ప్రతీ కదలికను గమనిస్తూనే ఉంటామని.. మెరిట్ కోటా తప్ప కాంగ్రెస్‌లో ఏ కోటా లేదని స్పష్టం చేశారు. మెరిట్ కోటాలో పాస్ అయితేనే పదవులు వస్తాయని చెప్పారు. కాంగ్రెస్ అధ్యక్ష పదవి చాలా విలువైనదని.. ఈ పదవిని దుర్వినియోగం చేస్తే దేవుడు కూడా కాపాడలేడన్నారు. 'డీసీసీ అధ్యక్ష పదవి మీ ఉన్నతికి తొలిమెట్టు' అని పేర్కొన్నారు. అవినీతి ఆరోపణలతో కాంగ్రెస్ అగ్రనాయకులను అవమానపరచాలని బీజేపీ కుట్ర చేస్తోందని మండిపడ్డారు. రాహుల్ గాంధీకి ఉండడానికి సొంత ఇల్లు కూడా లేదని సీఎం రేవంత్ రెడ్డి పేర్కొన్నారు.షర్మిలపై పొగడ్తలు..ఈ కార్యక్రమంలో ఏపీసీసీ చీఫ్ వైఎస్ షర్మిలపై సీఎం రేవంత్ రెడ్డి పొగడ్తల వర్షం కురిపించారు. రాజకీయ వారసత్వం నుంచి షర్మిల వచ్చినా ఆమె అవకాశాలను తీసుకోలేదన్నారు. ముళ్లబాటలో కూడా ఏపీలో కాంగ్రెస్ కోసం షర్మిల కష్టపడుతున్నారని తెలిపారు. ప్రజల దగ్గరికి వెళ్ళి రాజకీయాల్లో రాణించాలని షర్మిల చేస్తున్న కృషిని ఆదర్శంగా తీసుకోవాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. కాగా, డీసీసీ అధ్యక్షుల శిక్షణ కార్యక్రమానికి తెలంగాణ పీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్, ఆంధ్రప్రదేశ్ పీసీసీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల హాజరయ్యారు. అలాగే, రెండు రాష్ట్రాల నుంచి సుమారు 70 మంది డీసీసీ అధ్యక్షులు ఈ శిక్షణ తరగతుల్లో పాల్గొన్నారు.

# ఏడాదిలోనే 26 లక్షల కోట్లు

వాషింగ్టన్, ఫిబ్రవరి 21:ఇతర దేశాల నుంచి అమెరికాలోకి వచ్చే వస్తువులపై భారీగా సుంకాలు విధించటం ద్వారా అమెరికా ఖజానాను నింపాలన్న ట్రంప్ ఆశయం గతేడాది నెరవేరింది.ఇతర దేశాల నుంచి అమెరికాలోకి వచ్చే వస్తువులపై భారీగా సుంకాలు విధించటం ద్వారా అమెరికా ఖజానాను నింపాలన్న ట్రంప్ ఆశయం గతేడాది నెరవేరింది. 2025 ఏప్రిల్‌లో భారత్ సహా అనేక దేశాలపై సుంకాలను భారీగా విధించిన తర్వాత నుంచి కస్టమ్స్ డ్యూటీ, ఇతర పన్నులు, ఫీజుల ద్వారా అంతకుముందు ఉన్న సుంకాలతో కలిపి మొత్తంగా దాదాపు రూ.26,06,300 (287 బిలియన్‌డాలర్లు) కోట్ల ఆదాయం వచ్చింది. 2024తో పోల్చితే ఇది ఏకంగా మూడింతలు అ?ధికం కావటం గమనార్హం. అన్ని దేశాలపై కలిపి ట్రంప్ సగటున 17%సుంకాలు విధించారు. 1932 తర్వాత ఇవే అత్యధిక సుంకాలు.వాణిజ్య లోటు తగ్గినా..ఇతర దేశాలతో అమెరికాకు ఉన్న వాణిజ్య లోటును తగ్గించి, తన దేశంలోని వస్తూత్పత్తి పరిశ్రమను బలోపేతం చేయటం కోసమే సుంకాలు విధిస్తున్నట్లు నాడు ట్రంప్ ప్రకటించారు. ఇతర దేశాల నుంచి అమెరికా కొంటున్న వస్తువులు అధికంగా, ఇతర దేశాలకు అమెరికా అమ్ముతున్న వస్తువులు తక్కువగా ఉంటున్నాయని.. ఈ పరిస్థితిని సుంకాల ద్వారా మార్చేస్తానని ఆయన తెలిపారు. ట్రంప్ ఆశించినట్లుగానే వాణిజ్య లోటు 2009 సెప్టెంబర్ స్థాయికితగ్గింది. అయితే, అమెరికాలో తయారీ పరిశ్రమ భారీగా వృద్ధి సాధిస్తుందని, ఉద్యోగాల కల్పన జరుగుతుందన్న ట్రంప్ అంచనాలు తప్పాయి. సుంకాల వల్ల ఇతర దేశాల నుంచి దిగుమతి చేసుకొనే వస్తువుల ధరలు పెరిగినప్పటికీ.. అమెరికా కంపెనీలు కొనుగోళ్లను కొనసాగించాయి. దీంతో అమెరికాలో ఆ వస్తువుల ధరలు పెరిగి అంతిమంగా ఆ దేశ



ప్రజలపైనే అధిక భారం పడింది. మరోవైపు అమెరికాలో వస్తూత్పత్తి ఆశించిన స్థాయిలో పెరగకపోవటంతో ఉద్యోగాల కల్పన కూడా జరగలేదు. సుంకాలు అధికంగా ఉన్న ఆటోమొబైల్ పరిశ్రమ మరింత ఒత్తిడికి గురైంది. అయితే, దీర్ఘకాలంలో దేశంలోనే కొత్త కంపెనీలు పుట్టుకొస్తాయని ట్రంప్ వాదన.అమెరికా ప్రజలపైనే భారంట్రంప్ సుంకాలు అంతిమంగా ఆయన దేశ ప్రజలపైనే అధిక ధరల భారం మోపాయి. అమెరికా ప్రజలు వినియోగిస్తున్న వస్తువుల్లో అత్యధికం ఇతర దేశాల నుంచే దిగుమతి చేసుకుంటుండటంతో.. సుంకాల వల్ల వాటి ధరలు పెరిగాయి. దీంతో అమెరికా రిటైల్ సంస్థలు ప్రారంభంలో వస్తువుల ధరలను పెంచాయి. తర్వాతి కాలంలో కొనుగోలుదారులను కోల్పోవాల్సి వస్తుందన్న భయంతో లాభాలను కొంతవరకు తగ్గించుకొని ధరలను తగ్గించాయి. దీంతో 2025 చివరి నాటికి అమెరికాలో రిటైల్ ద్రవ్యోల్బణం సాధారణ స్థితికి వచ్చింది. అయినా, ట్రంప్ టారి?ఫల వల్ల తమ జీవితాలు దుర్భరంగా మారాయని ఓ సర్వేలో 51% మంది తెలిపారు.





# అభిషేక్ ఫామ్ అందుకుంటే ప్రత్యర్థులకు కష్టాలు తప్పవు

## సూర్యకుమార్ యాదవ్

టీమిండియా స్టార్ బ్యాటర్ అభిషేక్ శర్మ.. టీ20 ప్రపంచ కప్ 2026లో తీవ్రంగా విఫలమవుతూ వస్తున్నాడు. ఆడిన మూడు మ్యాచుల్లో డకౌట్‌గానే వెనుదిరిగాడు. దీంతో అతడి ఫామ్‌పై అంతటా ఆందోళన వ్యక్తమవుతోంది. ఈ నేపథ్యంలో కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్.. అభిషేక్ ఫామ్‌పై స్పందించాడు.టీమిండియా స్టార్ బ్యాటర్ అభిషేక్ శర్మ.. టీ20 ప్రపంచ కప్ 2026లో తీవ్రంగా విఫలమవుతూ వస్తున్నాడు. ఆడిన మూడు మ్యాచుల్లో డకౌట్‌గానే వెనుదిరిగాడు. దీంతో అతడి ఫామ్‌పై అంతటా ఆందోళన వ్యక్తమవుతోంది. ఈ నేపథ్యంలో కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్.. అభిషేక్ ఫామ్‌పై స్పందించాడు. సూపర్ 8లో భాగంగా ఆదివారం సౌతాఫ్రికాతో టీమిండియా తలపడనుంది. ఈ క్రమంలో సూర్య ప్రెస్ కాన్ఫరెన్స్‌లో మాట్లాడాడు.‘అభిషేక్ ఫామ్‌పై మాకు ఎలాంటి ఆందోళన లేదు. అతడి ఫామ్ గురించి ఆందోళనపడేవారి గురించే నా ఆందోళన. ఇది టీమ్ గేమ్. ఒక్కోసారి ఎలాంటి బ్యాటర్‌కైనా ఇలాంటి పరిస్థితి ఎదురవుతూ ఉంటుంది.అభిషేక్ గతేడాది మొత్తం అద్భుతంగా ఆడి మమ్మల్ని కవర్ చేశాడు. ఇప్పుడు మేం అతడికి మద్దతుగా నిలుస్తున్నాం. అభిషేక్ ఒక్కసారి కుదురుకుంటే ఎంతంటి భారీ ఇన్నింగ్స్‌లు ఆడతాడో అందరికీ తెలుసు. తనకున్న ప్రత్యేకమైన గుర్తింపుతో ఇన్నింగ్స్ స్టార్ట్ చేద్దామని చూస్తున్నాడు. అతడి ప్రయత్నం ఒక్కసారి సఫలమైతే చాలు ఆపడం చాలా కష్టం.అభిషేక్ విఫలమైతే మిగతా బ్యాటర్లంతా పరుగులు చేస్తాం. ఇక్కడ నా ఆందోళన అంతా ప్రత్యర్థుల గురించే. ఇప్పటి వరకు అతడు పరుగుల ఖాతా తెరవలేదు. రన్స్ రాబట్టడం మొదలైతే మాత్రం వారికి కష్టాలు తప్పవు. అతడిని ఎలా ఎదుర్కోవాలనేది వారి ఆందోళన. సంజు శాంసన్ రావాలని మీరు కోరుకుంటున్నారా? అభిషేక్ లేదా తిలక్ వర్మ స్థానంలో ఆడాలని భావిస్తున్నారా? ప్రతి మ్యాచ్‌లో భారీ స్కోర్ చేయాలని అనుకుంటున్నాం. అందుకు సన్నద్ధమవుతున్నాం. తుది జట్టు పైనా కసరత్తు చేస్తాం’ అని సూర్య చెప్పుకొచ్చాడు.








# భిన్నమైన పాత్రలలో నభా నటేశ్

నభా నటేశ్ నటించిన 'స్వయంభు, నాగబంధం' చిత్రాలు ఈ యేడాది వేసవి కానుకగా విడుదల కాబోతున్నాయి. ఈ రెండు సినిమాల్లో భిన్నమైన పాత్రలను నభా నటేశ్ పోషించింది.బ్యూటిఫుల్, టాలెంటెడ్ హీరోయిన్ నభా నటేష్ కు ఈ సమ్మర్ ఎంతో స్పెషల్‌గా ఉండబోతోంది. ఆమె నటించిన రెండు భారీ పాన్ ఇండియా చిత్రాలు 'స్వయంభు' 'నాగబంధం' ఈ వేసవి విడుదలకు సిద్ధమవుతున్నాయి. భిన్నమైన కథా నేపథ్యాలతో తెరకెక్కిన ఈ రెండు చిత్రాల్లో నభా డిఫరెంట్ రోల్స్‌లో ప్రేక్షకుల్ని అలరించబోతోంది. 'నాగబంధం' చిత్రంలో పార్వతి క్యారెక్టర్‌లో, 'స్వయంభు' చిత్రంలో సుందరవల్లి అనే యువరాణి పాత్రలో ఆమె నటిస్తోంది.ఈ రెండు చిత్రాలతో ఆమె సాలిడ్ లైనప్ చేసుకుందని చెప్పుకోవచ్చు. 'స్వయంభు, నాగబంధం' చిత్రాల్లోని కంటెంట్ ఆడియెన్స్‌కు రీచ్ అయితే నభా నటేష్ హీరోయిన్‌గా మరో స్థాయికి వెళ్ళడం ఖాయం. ఈ రెండు చిత్రాల విజయాల పట్ల, తన క్యారెక్టర్స్‌కు రాబోయే రెస్పాన్స్ పట్ల నభా నటేష్ కాన్ఫిడెంట్‌గా ఉంది. ఇప్పటికే 'స్వయంభు, నాగబంధం' చిత్రాల టీజర్స్‌కు హ్యూజ్ రెస్పాన్స్ వస్తోంది.విశేషం ఏమంటే తెలుగులో నభా నటేశ్, నిధి అగర్వాల్ 'ఇస్మార్ట్ శంకర్' మూవీలో కలిసి నటించారు. వీరిద్దరికీ తెలుగులో అది మూడో చిత్రం. ఆ తర్వాత ఇద్దరూ పెద్ద విజయాలను అందుకోలేదు. అయితే... నిధి అగర్వాల్ నటించిన రెండు పాన్ ఇండియా మూవీస్ 'హరిహర వీరమల్లు, ది రాజా సాబ్' ఒకదాని తర్వాత ఒకటి వచ్చాయి. కానీ ఈ రెండు సినిమాలు సక్సెస్ సాధించలేదు. ఇప్పుడు అలానే నభా నటేశ్ నటించిన రెండు పాన్ ఇండియా సినిమాలు 'స్వయంభు, నాగబంధం' ఒక దాని వెనుక ఒకటి వస్తున్నాయి. మరి నభా నటేశ్ అయినా... ఈ సినిమాలతో విజయాన్ని అందుకుంటుందేమో చూడాలి. ఇందులో స్వయంభు ఏప్రిల్ 10న విడుదల కానుంది.తెలుగు సినిమా

